ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

**- నిర్మాణం కోసం రూ.పది లక్షలు రుణ సాయం చేయాలి**
**- సచివాలయాల ఎదుట సిపిఎం ధర్నాలు - అధికారులకు వినతులు**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్/హాస్పిటల్**

కర్నూలు నగరంలో అర్హులైన నిరుపేదలందరికీ జిఒ నెంబర్ 30 ప్రకారం 2 సెంట్ల స్థలమిచ్చి, రూ.పది లక్షల రుణ సహాయం చేయాలని సోమవారం సిపిఎం ఓల్డ్‌సిటీ, న్యూసిటీ కమిటీల ఆధ్వర్యంలో సచివాలయాల ఎదుట సోమవారం ధర్నా చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కర్నూలు నగరంలోని రెండవ వార్డు సచివాలయం ముందు ఎస్‌డి ఖాజా పాష అధ్యక్షతన, ధర్నా చేశారు. సిపిఎం ఓల్డ్‌సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులుఎస్‌ఎండి షరీఫ్ ,సిపిఎం సీనియర్ నాయకులు డి.పార్వతయ్య లు మాట్లాడారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో అనేక మంది పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజలు ఎస్‌టి, బిసి మైనారిటీలు బాడుగ ఇళ్లలో నివాసం ఉంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న నిత్యావసర వస్తువుల ధరల భారాలను మోస్తూ బాడుగలు చెల్లించలేక, కరెంటు బిల్లులు కట్టలేక, అష్ట కష్టాలు పడుతున్నా ప్రజానీకానికి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి , నిర్మాణానికి రూ.పది లక్షల రుణ సహాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజానీకానికి సమీకరించి, పెద్ద ఎత్తున కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు. అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని 6, 8, 9, 10, 12 వార్డుల్లో సచివాలయం ముందు ధర్నా చేశారు. సిపిఎం నగర నాయ కులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. సిపిఎం ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి రాజశేఖర్ పార్వతయ్య, కమిటీ సభ్యులు గురు శేఖర్, నగర నాయకులు సి .జయమ్మ మాట్లాడారు.

**కర్నూలు కార్పొరేషన్ :** కర్నూలు 34వ వార్డు 66, 67, 68 సచివాలయల ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని వార్డు నాయకులు సి.రాముడు అధ్యక్షతన ధర్నా చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్, జిల్లా నాయకులు వెంకట్రాముడు మాట్లాడారు.

**కర్నూలు హాస్పిటల్ :** అర్జీ పెట్టుకున్న వారందరికీ సర్వే చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 37వ వార్డులోని 97వ సచివాలయం ముందు 36, 37, 41 వార్డుల పరిధిలోని లబ్ధిదారులతో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సచివాలయం ఇంచార్జ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మౌలాలికి వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ అలివేలు, వార్డు కార్యదర్శి రెహమాన్‌బాష, వార్డు సిపిఎం సీనియర్ నాయకులు జమ్మన్న, సత్యం, గుర్రప్ప, ఐద్వా నగర కమిటీ సభ్యులు అనసూయమ్మ, వలి పాల్గొన్నారు. కల్లూరు 83,84 సచివాలయల ఎదుట సిపిఎం ఆధ్వర్యం లో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వార్డు కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్, నగర కమిటీ సభ్యులు హుస్సేన్ బాష మాట్లాడారు. ముజఫర్ నగర్ 81, 82 సచివాలయం వద్ద సిపిఎం ధర్నా గతంలో ఇంటి స్థలాల కోసం పేదలు ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించి స్థలాలు చూపించాలని సిపిఎం నాయకులు కోరారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుధాకరప్ప, ఎం.దావీదు, ఆటో యూనియన్ నాయకులు బి.అయ్యస్వామి మాట్లాడారు.


వినతిపత్రం అందజేస్తున్న రాజశేఖర్, తదితరులు


వినతిపత్రం అందజేస్తున్న అలివేలు, తదితరులు

వినతిపత్రం అందజేస్తున్న గురుశేఖర్, తదితరులు

వినతిపత్రం అందజేస్తున్న నరసింహులు

# కార్బైడ్ పరిశ్రమను తెరిపించాలి

- **పిఎఫ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి**
- **సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ**
- **కలెక్టరేట్ ఎదుట కార్బైడ్ కార్మికుల ధర్నా**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు మండలం దిన్నె దేవరపాడు పరిధిలో ఉన్న విబిసి (కార్బైడ్) పరిశ్రమలో గతంలో 25 సంవత్సరాలు దాదాపు 250 మంది కార్మికులు పనిచేసే వారని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్.రాధాకృష్ణ అన్నారు. వెంటనే ఈ పరిశ్రమలు తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ దగ్గర విబిసి కార్బైడ్ పరిశ్రమ కార్మికులు ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ పరిశ్రమ ప్రముఖ పారిశ్రామిక వేత్త రామారావు కుటుంబం నడిపిందని, ఇన్‌టైంలో బ్యాంకులో ఉన్న అప్పులు కట్టకపోవడంతో లిక్విడేషన్‌కు వెళ్ళిందని తెలిపారు. కామిని స్టీల్ యాజమాన్యం వారూ రూ.500 కోట్ల విలువగలిగే పరిశ్రమను కేవలం రూ.100 కోట్లకు లిక్విడేషన్‌తో తీసుకున్నారన్నారు. కొత్త యాజమాన్యం పరిశ్రమను తీసుకున్న తర్వాత నడపకుండా దాని ఆస్తుల్ని అమ్మాలని ప్రయత్నం చేస్తుందన్నారు. స్థానిక కార్మికుల అడ్డుకుంటే టిడిపి నాయకుల అండతో రాత్రిపూట విలువైన సామాన్లు తరలించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. దీనికి పాణ్యం ఎమ్మెల్యే అనుచరులు అండగా నిలుస్తున్నారన్నారు. పరిశ్రమ కొనుగోలుపై పాత యాజమాన్యం కోర్టుకు వెళ్ళిందన్నారు. ప్రస్తుతం ఈ పరిశ్రమ వ్యవహారాలు కోర్టులో నడుస్తున్నదని, అలాంటప్పుడు సామాన్లు విలువైన పరికరాలు రాత్రిపూట తరలించడానికి పోలీసు అధికారులు అడ్డుకోవాలని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2011 నుండి ఈ పరిశ్రమ ఒడుదుడుకులతో నడుస్తూ 2019 వరకు వరకు నడిచిందన్నారు. ఆ సందర్భంలో కార్మికుల నుండి పిఎఫ్ కాంట్రిబ్యూషన్ కట్ చేసిన యాజమాన్యం తన వాటా చెల్లించకపోవడంతో దాదాపు రూ.మూడు కోట్ల పిఎఫ్ బకాయిలు ఉన్నాయన్నారు. కార్మికులు రిటైర్డ్ అయిన వారికి ఎటువంటి పెన్షన్ రావడం లేదని తెలిపారు. కొత్తగా పరిశ్రమను తీసుకున్న యాజమాన్యం పిఎఫ్ బకాయిలు మొత్తం చెల్లిస్తామని చెప్పి, చెల్లించకుండా పరిశ్రమలో ఉన్న మెటీరియల్‌ను తరలించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. దానిని కార్మికులు అడ్డుకున్నారని, దాంతో రాత్రిపూట తరలిస్తున్నారని తెలిపారు. కామిని స్టీల్ వాళ్లు గతంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు స్థానిక రాజకీయ నాయకుల అండతో ఆ పరిశ్రమలోని మెటిరియల్‌ను తీసుకెళ్లే ప్రయత్నం చేసినప్పుడు కార్మికులు వాటిని అడ్డుకున్నారన్నారు. కానీ కామిని స్టీల్ యాజమాన్యం కొత్త టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పుడున్న రాజకీయ నాయకుల అండతో మళ్లీ పరిశ్రమలో ఉన్న మెటీరియల్‌ను తరలిస్తున్నారన్నారు. మెటీరియల్ తరలించడం ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకుని ఆపాలన్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించేలాగా చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు తిరిగి తెరిపించడం కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని, దొంగతనంగా మెటీరియల్‌ను తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. విబిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదిశేషన్న, లక్ష్మన్న, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు చేయకుంటే 17న హైవేల దిగ్బంధం

**- రైతులను ఆదుకోవాలి**
**- ఎపి రైతు సంఘం హెచ్చరిక**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

కర్నూలు జిల్లాలో పొగాకు పంటను పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, ఈనెల 17 నాటికి అన్ని రకాల పొగాకు కొనుగోలు చేయకుంటే హైవేలు, పొగాకు కేంద్రాలను దిగ్బంధిస్తామని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ హెచ్చరించారు. సోమవారం కార్మిక కర్షక భవన్ రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో అత్యధికంగా పొగాకును రైతులు సాగు చేశారని తెలిపారు. గత సంవత్సరం పొగాకుకు ధర పలకడంతో ఈసారి సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. దీన్ని అదునగా చూసుకొని కంపెనీ వాళ్ళు అమాంతం ధర తగ్గించారని తెలిపారు. అయినా ఇప్పటివరకు రైతుల దగ్గర నుండి పంటను పూర్తిగా కొనుగోలు చేయలేదన్నారు. దీనివల్ల రైతులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నట్లు చెప్పారు. చుక్క బర్రీ పొగాకు, కొనుగోలు చేసినప్పటికీ సిరి, సూరు, సిగరెట్టు పొగాకులు అట్లాగే రైతుల దగ్గర మిగిలి ఉన్నాయన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టి కొంటామని చెబుతుందని, నల్లబ, తెల్లబర్రి, పొగాకు గురించి మాత్రమే ప్రభుత్వం చెబుతున్నా మిగతా పొగాకు గురించి అంటే సిరి, సురు. సిగరెట్టు పొగాకుల కొనుగోలు గురించి మాట్లాడటం లేదన్నారు. అయినా ప్రభుత్వం 17వ తారీఖు నాటికి రాష్ట్రంలో ఉన్న పొగాకు అంతటినీ కొనుగోలు చేయాలన్నారు. అందుకు అవసరమైన రూ.450 కోట్లతో ఉంటున్నట్లు ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని, వెంటనే జిల్లాలో ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 17 వ తారీకు తర్వాత నేషనల్ హైవేలు పొగాకు కేంద్రాలు దిగ్బంధనం చేస్తామని రామకృష్ణ హెచ్చరించారు. అన్యాయానికి గురైన రైతులందరూ పోరాట మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ప్రభుత్వం మాట పైన నిలబడాలని, రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బాలపీర, జి. ఆంజనేయులు, కల్లూరు మండలం నాయకులు మాజీ సర్పంచి గొందిపర్ల, శకునాల నాయకులు, బి. చంద్రబాబు నాయుడు, నన్నూరు మధుసూదన్ పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై దృష్టి

**- కలెక్టర్ రంజిత్‌బాషా**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఇన్చార్జి డిఆర్ఒ వెంకటేశ్వర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**21న జిల్లా వ్యాప్తంగా యోగా**

ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో పారిశుధ్య కార్మికులతో మంగళవారం యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు వారి సిబ్బంది కూడా హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా నుండి దాదాపు 11 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా అంతటా అన్ని వేదికల్లో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ యోగా దినోత్సవంపై అధికారులతో సమీక్షించారు. సమావేశంలోజాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య , ఇంచార్జి డిఆర్ఒ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తాగునీటి సమస్యను పరిష్కరించండి : సిపిఎం**

నన్నూరు గ్రామంలోని 11,12 వ వార్డులలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సచివాలయంలో బిల్ కలెక్టర్‌కు సిపిఎం మండల నాయకులు ఎస్ .మధుసూదన్, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.షాజహాన్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 11 ,12 వార్డులలో తాగడానికి నీళ్లు లేక స్థానికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పనులు వదులుకొని బోర్ల వద్ద తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఆకులమధు, వలి, స్వాములు పాల్గొన్నారు.

స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ ఎస్.రవీంద్రబాబు

# నేడు పారిశుధ్య కార్మికుల యోగా ప్రదర్శన

**-5వేల మంది కార్మికులు పాల్గొనే అవకాశం -ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్**

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా మంగళవారం 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి ఔట్‌డోర్ స్టేడియం మైదానంలో ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గత నెల రోజులుగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలు నిర్వహించామని, అనేక వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి యోగా ఆసనాల శిక్షణను ఇచ్చామన్నారు. మంగళవారం ఔట్‌డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి పారిశుధ్య కార్మికులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరవుతారని చెప్పారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నగర ప్రజలు సైతం హాజరు కావాలని కమిషనర్ కోరారు.



# ధన్యవాదాలు తెలిపిన డిసిఎంఎస్ ఛైర్మన్

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

నంద్యాల మార్కెటింగ్ యార్డులో ఆదివారం ప్రమాణ స్వీకారం చేపట్టిన సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ తరూర్ జేమ్స్, తదితర నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు డిసిఎంఎస్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా ఈనెల 15న నంద్యాల మార్కెట్ యార్డులో పదవీ ప్రమాణస్వీకారం చేశానన్నారు. జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుకు రాష్ట్రస్థాయి జిల్లా ఛైర్మన్లకు, డైరెక్టర్లకు, రాష్ట్ర, జిల్లా స్థాయి టిడిపి నాయకులకు, మండల స్థాయి నాయకులుకు, కార్యకర్తలకు, అభిమానులకు, రైతాంగానికి, పత్రికా, మీడియా ప్రతినిధులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఆశీర్వాదంతో రానున్న రోజులలో విధులను సక్రమంగా నిర్వహిస్తానని, సహకారం ఇలాగే అందివ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# అంగన్వాడీ వర్కర్లకు తల్లికి వందనం అమలు

**తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా**

**ప్రజాశక్తి- కోడుమూరు రూరల్**

అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం వారు సిఐటియు మండల కార్యదర్శి జిపి.వీరన్న ఆధ్వర్యంలో ప్రాజెక్టు నాయకురాలు సూలమ్మ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ధర్నా చేశారు. సిఐటియు మండల అధ్యక్షులు గఫూర్‌మియ్యా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్స్‌కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, గత ప్రభుత్వంలో అంగన్వాడి కార్యకర్తలు 42 రోజులపాటు సమ్మె చేస్తే సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం చర్చలు జరిపి సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, జీవో మాత్రం విడుదల చేయలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అంగన్‌వాడీలకు హామీ ఇచ్చి విస్మరించారన్నారను. అలాగే తల్లికి వందనం పథకంలో అర్హత ఉన్నవాళ్ల చాలామందికి రాలేదని, కరెంట్ బిల్లును ఇంకోటి అను ఇంకోటి అను సాగు చూపించి ఆపేశారన్నారు. ప్రభుత్వం రాని వాళ్ళని సచివాలయాల ద్వారా విచారణ చేయించి అర్హులందరికీ కూడా వెంటనే వారికి తల్లికి వందనం పథకం అమలు చేయాలని అన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు గఫూర్ మియ్యా

ఈ కార్యక్రమంలో అరుణ, హైమావతి, రజియా, భాగ్యమ్మ, విజయ,సుశీల, ఫాతిమా, ఎర్రక్క, మండలంలోని అంగన్వాడీ టీచర్లందరూ తదితరులు పాల్గొన్నారు.

**పత్తికొండ:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి వర్కర్స్‌లకు సంక్షేమ పథకాలను వర్తింపుచేయాలని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. పత్తికొండ తహశీల్దార్ కార్యాలయం దగ్గర అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సిఐటియు గౌరవ అధ్యక్షులు దస్తగిరి అధ్యక్షతన సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర మాట్లాడారు. తహశీల్దార్ హుస్సేన్ సాహెబ్ వినతిపత్రం అందజేశారు.

**సి బెళగల్ :** అంగన్వాడీలకు ప్రభుత్వం ద్వారా అందే తల్లికి వందనం, ఇతర సంక్షేమ ఫలాలు తప్పక ఇవ్వాలని సిఐటియు డివిజన్ నాయకులు జె మోహన్ డిమాండ్ చేశారు. స్పందన కార్యక్రమంలో భాగంగా మండల అంగన్వాడీ లతో సమీక్షించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ కు తల్లికి వందనం అమ లు చేయాలి : సిఐటియు, సిపిఎం

**మద్దికేర :** అంగన్వాడి వర్కర్లకు తల్లి వందనం అమలు చేయాలని సిఐటియు సిపిఎం మండల నాయకులు అన్నారు. తహశీల్దార్ ఆఫీస్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ గుండాల నాయక్ కు వినతి పత్రం అందజేశారు.

**గూడూరు:** అంగన్వాడి కార్మికుల అందరికీ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని గూడూరులో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సుజాత, రత్నమ్మ ఆధ్వర్యంలో గూడూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు.

సి బెళగల్ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

# ప్రభుత్వ విద్య రక్షణే లక్ష్యం : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్**

ప్రభుత్వ విద్యను రక్షించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభల సందర్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయం విసి కాన్ఫరెన్స్ హాలులో వాల్ పోస్టర్లను రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి వెంకట బసవ రావు, రెక్టార్ ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాయలసీమ యూనివర్సిటీ విసి వెంకట బసవరావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఎస్ఎఫ్ఐ పోరాటం చేయాలని విద్యార్థుల కృషికోసం తమకు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అఖిల భారత మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్పలు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభలు ఈనెల 27నుండి 30 వరకు కేరళ రాష్ట్రం కేంద్రంగా భారత విద్యార్థుల సమస్యలపై పోరాటాలకు వేదిక కాబోతోందన్నారు. . పోరాటాల ద్వారా ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు సిద్ధం కావాలన్నారు. నూతన విద్యా విధానాన్ని ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు వ్యతిరేకిస్తున్నరన్నారు. ఈకార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ, జిల్లా సహాయకార్యదర్శులు అమర్ బాబు, సాయి, అంజి, నారాయణ, కృపాకర్, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆలిండిమహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌యువిసి

# వై జమ్మన్న అస్తమయం

**ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర ఉపా ధ్యక్షులుగా సేవలు అంది ంచిన వై.జయన్న (85) సోమ వారం సాయంత్రం మృతిచెందారు. ఎంతో మంది విద్యార్థులకు ప్రత్యేక పాఠశాల నిర్వహించారు. వయోజ నులకు రాత్రి పాఠశాలలు నిర్వహించిన ఉపాధ్యాయ ఉద్యమ కెరటం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తిరస్కరించిన మహోన్నత వ్యక్తి పదవి విరమణ పొందిన వై జమ్మన్న హైదరా బాదులోని తన స్వగృహంలో కన్నుమూశారు.

గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి విక్రాంత్‌పాటిల్

# విచారించి చట్టపరంగా న్యాయం చేస్తాం: ఎస్‌పి

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐ లు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సన్మానం

**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టర్**

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కర్నూలు జిల్లా వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు కరణం కిషోర్ కుమార్, సభ్యులు ఎన్ .నారాయణరెడ్డి లు మంత్రాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ప్రహ్లాద జోషిని శాలువ మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలి

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :** స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల ఐదు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని ఓల్డ్ సిటీ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరుకు సిఐటియు ఓల్డ్ సిటీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించింది. విజయ రామాంజనేయులు ,నగర కమిటీ సభ్యులు కుమార్ మాట్లాడుతూ కర్నూలు నగరపరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు 5 నెలలుగా జీతాలు పెండింగు ఉండటం వలన కార్మికుల కుటుంబాల గడవక చాలా అవస్థలు పడుతున్నారన్నారు. కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్‌మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ.18500 జీతం ఇఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి ఏజెన్సీలతో కార్మికుల కడుపు కొట్టారన్నారు. గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ జోక్యం చేసుకొని స్టాండింగ్ కమిటీలో నాలుగు నెలల జీతాలు మంజూరు చేసినా వాటిని ఇవ్వడానికి కూడా అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## నందవరంలో కలెక్టర్ పర్యటన

**ప్రజాశక్తి - నందవరం**

నందవరం గ్రామంలో కలెక్టర్ రంజిత్ బాషా పర్యటించారు. సోమవారం ఆయన తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను, రికార్డుల స్టోరేజ్ రూమును పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మోటేషన్ రికార్డుల పట్ల తహశీల్దార్ శ్రీనివాసులును అభినందించారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. తల్లికి వందనం నగదు రాని వారి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మండల పరిషత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు. మండలంలో నిలిచిపోయిన హౌసింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారికి సూచించారు. మండలంలో ముఖ్యంగా రైతులు పొలాల్లో ఫారంపాండ్స్ (ఇంకుడు గుంతలు) తీయించుకునేలా అవగాహన కల్పించాలని ఉపాధి అధికారులకు సూచించారు. మండలంలో 260 ఫారంపాండ్స్ పనులు లక్ష్యంగా ఇవ్వగా కేవలం 50 మాత్రమే పూర్తి కావడంపై ఆయన అధికారులను ఆరా తీశారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ పుల్లయ్య, డిప్యూటీ ఎంపిడిఒ సందీప్, డిటి మహేష్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

## నేర నియంత్రణకు చర్యలు : ఎస్పీ

**ప్రజాశక్తి - నందవరం**

విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసులకు సూచించారు. సోమవారం ఆయన నందవరం మండలంలో పర్యటించారు. ముందుగా నందవరం పోలీసు స్టేషన్‌ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. పోలీసులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాధితులు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం నాగలదిన్నె చెక్ పోస్టును సందర్శించి పరిశీలించారు. అనంతరం గురజాల గ్రామంలో వెలిసిన శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మధుసూధన్ రావు, నందవరం ఎస్ఐ కేశవ పాల్గొన్నారు.

నాగలదిన్నె చెక్ పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ

## తహశీల్దార్ రాజేశ్వరి బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి - గోనెగండ్ల**

గోనెగండ్ల తహశీల్దార్‌గా పి.రాజేశ్వరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. తహశీల్దార్‌గా పనిచేస్తున్న కుమారస్వామి కర్నూలుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కలెక్టరేట్‌లో పని చేస్తున్న పి.రాజేశ్వరి తహశీల్దార్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ రఘువీరా ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది పూలమాలలు, పుష్పగుచ్ఛం అందజేసి తహశీల్దార్‌కు స్వాగతం పలికారు.

స్వాగతం పలుకుతున్న కార్యాలయ సిబ్బంది

### ఇంజినీరింగ్ వర్కర్ల సమస్యను
## సిఎం దృష్టికి తీసుకెళ్తాం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - ఆదోని**

మున్సిపల్ కాంట్రాక్టు ఇంజినీరింగ్ వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. సోమవారం పట్టణంలోని భీమాస్ కూడలిలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ఎమ్మెల్యే పార్థసారథి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న వారి జీతాలు తక్కువగా ఉండడంతో ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరడం సబబేనని చెప్పారు. వర్కర్స్ యూనియన్ నాయకులు సోమన్న, హమీద్ ఉన్నారు.

శిబిరంలో సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే

# ఎల్ఎల్‌సి పనుల్లో నాణ్యత డొల్ల

**- ఫేస్-2 కింద రూ.300 కోట్ల పనులు - నిబంధనలు గాలికి.. రూ.కోట్లల్లో అక్రమాలు**
**- కొరవడిన ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ**

**ప్రజాశక్తి - హోళగుంద**

జిల్లా పశ్చిమ ప్రాంతానికి తుంగభద్ర దిగువ కాలువ వరప్రదాయిని. తుంగభద్ర డ్యామ్ నుంచి పశ్చిమ ప్రాంతానికి 24 టిఎంసి ల నీటి వాటా ఉంది. జిల్లాలోని ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల కు సాగు, తాగునీరు అందిస్తోంది. ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల తో పాటు 194 గ్రామాలకు తాగునీరు అందించడమే కాకుండా ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రతే డాది 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. దశాబ్దాల క్రితం కాలువలు కావడంతో గట్లు బలహీన పడ్డాయి. కాలువలో పూడిక పేరుకుపోయింది. దెబ్బతిన్న కాలువ గట్లకు సిసి లైనింగ్, పూడికతీత పనులకు గాను ఫేస్-2 కింద రూ.300 కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పెద్ద స్థాయి పలుకుబడి ఉండడం, తుంగభద్ర బోర్డు అధికారుల చేతివాటం కారణంగా నాణ్యత లోపించింది. కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడంతో రూ.కోట్లల్లో అవినీతికి పాల్పడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎల్ఎల్‌సికి నల్ల మట్టి వేసి సిసి బెడ్డింగ్ వేస్తున్న సిబ్బంది

**గుత్తేదారులకు పెద్దల అండ**

గత వైసిపి ప్రభుత్వంలో ప్రారంభమైన పనులను కూటమి ప్రభుత్వం వచ్చాక రద్దు చేసి మళ్లీ టెండర్ ద్వారా ఆ కాంట్రాక్టర్లే చక్రం తిప్పి పెద్దల అండదండలతో పనులను చేజిక్కించుకున్నారు. గుత్తేదారులకు రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధుల అండ ఉంది. వైసిపి హయాంలో జరిగిన ఆర్‌సిసి లైనింగ్ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చేసుకున్నారంటే రాష్ట్రస్థాయిలో వారికి ఎలాంటి పరపతి ఉందో ఇట్టే అర్థమవుతుంది. అండ ఉండడంతో పనులు నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు.

**జరగాల్సింది ఇలా.. జరిగింది ఇలా..!**

ఎల్ఎల్‌సి 205వ కిలోమీటర్ల నుంచి 250వ కిలోమీటర్ల వరకు రూ.300 కోట్లతో పనులు జరుగుతున్నాయి. కాలువ గట్టు స్లోప్‌ను గ్రావెల్ నింపి గట్టిపడిన తర్వాత కాలువ గట్టు స్లోప్‌నకిరువైపులా కింద రోలింగ్ చేయాలి. రోలింగ్ చేసేందుకు ఎక్కడా రోలింగ్ యంత్రాలను ఉపయోగించ లేదు. కాలువ గట్టు పటిష్టతకు సంబంధిత పరిశీలన అధికారులు సదరు గ్రావెల్‌ను వాడవచ్చు అన్నాక మాత్రమే వాడాలి. అవేమీ పాటించకుండా నల్ల రేగడిలో బురద బురదగా ఉన్న వైట్ మట్టిని కాలువ గట్టు పనులకు వాడుతూ ఇదే ఇక్కడ దొరికే గ్రావెల్ అని గుత్తేదారులు చెప్పడం.. టిబి డ్యామ్ బోర్డు అధికారులు సైతం గంగిరెద్దులా తల ఊపడం.. అవినీతికి అద్దం పట్టినట్టుందని రైతులు, ప్రజలు పేర్కొంటున్నారు. ఇనుప కడ్డీలను నిలువుకు 10 ఎంఎం, వెడల్పుకు 8 ఎంఎం వాడాల్సి ఉండగా మొత్తానికి 8 ఎంఎం వాడుతూ 1:3 కూడా తుంగలో తొక్కారు. 1:2:4 నిష్పత్తి ప్రకారం సిమెంట్, ఇసుక, కంకర వాడాల్సి ఉండగా తగిన మోతాదులో వాడటం లేదని సమాచారం.

**రూ.కోట్లలో అవినీతి :** నిబంధనలకు విరుద్ధంగా సిమెంటు, స్టీల్‌ను వాడుతుండటం వల్ల 30 శాతం మేరకు సిమెంటు, స్టీల్‌ను పొదుపు చేస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న ఆర్‌సిసి లైనింగ్ పనుల్లో ఎస్టిమేషన్ ప్రకారం జరగకపోవడం వల్ల కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని అంటున్నారు.

**కొరవడిన అధికారుల నిఘా :** రూ.300 కోట్లతో జరిగే పనుల్లో ఇంజినీరింగ్ అధికారుల నిఘా కొరవడటం చర్చనీయాంశంగా మారింది. పనులను నాణ్యతగా చేయించేందుకు బోర్డు క్వాలిటీ కంట్రోల్ అధికారులు, థర్డ్ పార్టీ, ఇంజినీర్లు ఉన్నప్పటికీ పనుల్లో నాణ్యత లోపిస్తోంది. సంబంధిత అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారా? లేక ప్రభుత్వ పెద్దల ఒత్తిడే కారణమా అనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. పనులను మొదటిగా తుంగభద్ర బోర్డు ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. జరిగిన పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు థర్డ్ పార్టీ పరిశీలించి సర్టిఫై చేసిన తర్వాత 'ఎం' బుక్కులు రికార్డింగ్ చేసి బిల్లు ముందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలి. ఇంత తతంగం ఉన్నప్పటికీ అక్రమాలు జరుగుతున్నాయంటే అవినీతి పాపంలో ఎవరెవరి చేతివాటం ఎంత ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి.

### నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారులు

**- జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

రూ.300 కోట్లతో జరుగుతున్న దిగువ కాలువ ఆధునీకరణ పనుల్లో తుంగభద్ర బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. దిగువ కాలువకు నాణ్యమైన గ్రావెల్ వాడాల్సి ఉంది. దశాబ్దాల కాలం నుంచి ఇంతవరకు దిగువ కాలువలు తట్టుకోగలిగాయంటే నాణ్యమైన గ్రావెల్‌తో కూడుకుని ఉండటమే కారణం. ప్రస్తుతం గుత్తేదారులు నల్లరేగడి పొలంలో తీసిన కలర్ మట్టిని గ్రావెల్ అని చెప్పి వాడుతున్నారు. ఇలా అయితే త్వరగా సిసి లైనింగ్ పనులు దెబ్బతింటాయి. 1:3:4 నిష్పత్తి ప్రకారం సిమెంట్, కంకర, ఇసుక వాడాల్సి ఉంది. ఇష్టమొచ్చినట్లు ఎస్టిమేషన్ నిర్ణయించుకొని పనులు చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకపోవడమే కాకుండా ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. సంబంధిత అధికారులు స్పందించకపోతే రైతులతో కలిసి పనులు నిలిపివేస్తాం.

### పనులు పరిశీలిస్తాం

**- తుంగభద్ర బోర్డు ఎస్ఇ నారాయణ నాయక్, హోస్పేట్**

దిగువ కాలువ ఆధునీకీకరణ పనుల్లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణం పాటించడం లేదని ఎస్ఇ నారాయణ నాయక్‌ను వివరణ కోరగా.. పనులను పరిశీలిస్తామని, థర్డ్ పార్టీ, క్వాలిటీ కంట్రోల్ తుంగభద్ర బోర్డు అధికారులు, లస్కర్లు, దిగువ కాలువ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ - సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**ప్రజాశక్తి- దేవనకొండ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో గౌరవ వేతనంతో పని చేస్తున్న అంగన్వాడీలకు, స్కీమ్ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని సౌకర్యాలూ కల్పించాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి ముక్కెళ్ల అశోక్ డిమాండ్ చేశారు. స్కీంవర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం దేవనకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి జ్యోతి లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.12 వేలకు పని చేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయకపోవడం అన్యాయమని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతం లేకపోగా ప్రభుత్వం వైపు నుంచి కూడా సహాయం అందక ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారమే ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్ బాషా, మాబుని, ఎర్రమ్మ, భార్గవి, వెంకటలక్ష్మి, మంగమ్మ, వనిత, లక్ష్మీదేవి, నరసమ్మ, వరలక్ష్మి, కుల్సుంబి, గంగమ్మ, అనసూయ పాల్గొన్నారు. **చిప్పగిరి** తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు పి.హనుమంతు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ చిప్పగిరి సెక్టార్ నాయకులు బాల రంగమ్మ మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండడం వల్ల అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వానికి అనేకసార్లు తమ సమస్యలను విన్నవించుకున్నామని, 42 రోజుల సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. అది అమలుకు నోచుకోలేదని, గత ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీఇచ్చిందని తెలిపారు. గెలిచిన తర్వాత తల్లికి వందనం అంగన్వాడీలకు వర్తింపజేయకపోవడం అన్యాయమని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు వర్తింపజేసే విధంగా జిఒలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ... ఈ డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు విఠల్, అంగన్వాడీ నాయకులు విశాలాక్షి, పుల్లమ్మ, అంజినమ్మ, పద్మావతి, అనురాధ, హరిత పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ కార్యాలయం ముందు 300 మందితో ధర్నా నిర్వహించారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, అర్బన్ కార్యదర్శి నాగలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు, అంగన్వాడీ నాయకులు బి.నీరజ, తులసి, లక్ష్మీదేవి, మల్లేశ్వరి, గ్రేషమ్మ, అక్తర్ భాను, చిట్టెమ్మ, రామలింగమ్మ, యుఎం.నాగలక్ష్మి, షమీం, నాగేశ్వరమ్మ, జయమ్మ, సిఐటియు నాయకులు ఎం.రాజు, యు.రమేష్ పాల్గొన్నారు. **ఆలూరులో** సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. తహశీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, అంగన్వాడీ వర్కర్స్ నాయకులు జయశ్రీ, నాయకులు మైనా, గోవర్ధన్, అక్తరున్నీసా, నీలవేణి, భారతి పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** ప్రాజెక్టు (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ నుంచి భీమా సర్కిల్ మీదుగా ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.రామాంజనేయులు, బి.వీరారెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, రేణుక, సోమక్క మాట్లాడారు. అంగన్వాడీలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. అనంతరం తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. **మంత్రాలయం** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.రవికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.విశాలాక్షి, భీమేశ్వరి, సిఐటియు నాయకులు హెచ్.జయరాజు, అంగన్వాడీలు ద్రాక్షాయని, స్వప్న, ప్రమీల, మేరీ పాల్గొన్నారు. **కౌతాళం** తహశీల్దార్ కార్యాలయం ధర్నా చేపట్టి, తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు నాయకులు మల్లయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, రోజా, మేరీ, రాధ, దీప్తి, మీనాక్షి పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి విశ్వకుమార్, సిఐటియు మండల నాయకులు బాలకృష్ణ, అంగన్వాడీలు రాధ, విజయ లక్ష్మి, సరస్వతి, పద్మావతి, గోవిందమ్మ, నాగేంద్రమ్మ, హుస్సేన్ బీ, దానమ్మ, లక్ష్మీదేవి, మస్తాన్‌బీ, అంజినమ్మ, నరసమ్మ, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

దేవనకొండ తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చిప్పగిరి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కౌతాళంలో...

ఎమ్మిగనూరులో

ఆలూరులో

ఆదోనిలో...

## బీసీ సంక్షేమ బాలికల వసతిగృహం ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

**ప్రజాశక్తి- ఆలూరు**

ఆలూరులో బీసీ సంక్షేమ (ప్రీ మెట్రిక్) బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి నిరసన చేపట్టారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఎస్ఎఫ్ఐ గర్ల్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంయుక్త, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా మాట్లాడుతూ... ఆలూరులో బీసీ బాలికల సంక్షేమ వసతి గృహం లేక 5వ తరగతి వరకే చదివి బాలికలు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని తెలిపారు. హాలహర్వి, చిప్పగిరి, హొళగుంద, ఆస్పరి, దేవనకొండ మండల, గ్రామీణ ప్రాంతాల్లో సర్వే చేసినట్లు తెలిపారు. కేవలం వసతి గృహం లేకపోవడం వల్లే పిల్లలను చదివించుకోలేక పోతున్నామని చాలామంది తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఇక్కడున్న ఎస్సీ (ప్రీ మెట్రిక్) బాలికల సంక్షేమ వసతి గృహం 100 మంది విద్యార్థులకు సరిపడా భవనంలోనే 160 మంది విద్యార్థులు ఉంటూ అవస్థలు పడుతున్నారని తెలిపారు. అదనపు భవనాల కోసం వసతి గృహం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మణి, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, సుదీప్, విద్యార్థుల తల్లిదండ్రులు ఈశ్వర్, వీరేష్, లక్ష్మీ, సులోచన పాల్గొన్నారు.

## ఎఎంసి ప్రత్యేక శ్రేణి సెక్రటరీగా చంద్రమౌళి బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్**

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి సెక్రటరీగా జి.చంద్రమౌళి సోమవారం బాధ్యతలు చేపట్టారు. హిందూపురం నుంచి ఎమ్మిగనూరుకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైతులు పండించిన పంటలను అమ్ముకునే విషయంలో కమీషన్ ఏజెంట్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారని, అలాంటి కమీషన్ ఏజెంట్ లైసెన్సులను రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# వెన్నుపోటు దారుడెవరో ప్రజలకు తెలుసు

**- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ప్రదీప్ రెడ్డి**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

వెన్నుపోటు దారుడు ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసని, కూతురిని ఇచ్చిన సొంత మామ ఎన్‌టిఆర్‌ను చంద్రబాబు నాయుడు అధికారం కోసం వెన్నుపోటు పొడిచిన విషయం తెలిసిందేనని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో వారి ఆధ్వర్యంలో వెన్నుపోటుపై రచించిన పుస్తకాలను, కరపత్రాలను మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెన్నుపోటు పొడిచి, పార్టీని, అధికారాన్ని లాక్కున్నది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అంటేనే వెన్నుపోటుకు మారు పేరని, రాజకీయం కూడా వెన్నుపోటుగా తన స్వప్రయోజనాల కోసం ఎన్‌డిఎ కూటమితో ఒకసారి, యుపిఎ కూటమితో మరోసారి జతకట్టి ప్రజలను వెన్నుపోటు పొడిచారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ సంవత్సరం పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, తన రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో అశాంతి, అరాచకం, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అన్యాయం, అబద్దాలతో చట్టాన్ని ఉల్లంఘించడంతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ క్షీణించిందని విమర్శించారు. అదే జగనన్న పాలన కాలంలో ప్రజలందరికీ జగన్ అంటే నమ్మకం, భరోసా ఉండేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన తల్లికి వందనం పథకంలో కొందరి మహిళల పేర్లతో రూ.లక్షలు పొందే విధంగా జాబితాలో ఉందని విమర్శించారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం మండల కన్వీనర్లు భీమారెడ్డి, బెట్టనగౌడ్, రామ్మోహన్ రెడ్డి, ప్రహ్లాద చార్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.నాగరాజు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఏకాంబర రెడ్డి, మాబు సాబ్, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ రఘురాం, గజేంద్ర రెడ్డి, ఆర్లబండ సహకార సంఘం మాజీ అధ్యక్షులు మహాంతేష్ స్వామి, కామన్ దొడ్డి నరసింహులు, దొడ్డి నర్సన్న, ఎంపిపి అమరేష్, బుజ్జి స్వామి, రాజశేఖర రెడ్డి, శివరాం రెడ్డి, బసిరెడ్డి, మల్లికార్జున గౌడ్, తుమ్మిగనూరు ఈరన్న, చూడి రమేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక, వైసిపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, సీనియర్ నాయకులు బిఆర్.బసిరెడ్డిలు వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు.


మంత్రాలయం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ఎమ్మిగనూరు : మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

## అభివృద్ధిపై సవాల్‌కు సిద్ధం

**- వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

అభివద్ధిపై టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి చేసిన సవాల్‌కు సిద్ధంగా ఉన్నామని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. సోమవారం మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ నిధులు తప్ప ఏడాది పాలనలో నియోజకవర్గానికి రాఘవేంద్ర రెడ్డి పైసా కూడా ప్రత్యేక గ్రాంటు తెచ్చింది లేదని విమర్శించారు. గ్రామ, మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు రాఘవేంద్రరెడ్డి కుటుంబానికి గుర్తింపు తెచ్చింది రాంపురం రెడ్డి సోదరులనే విషయం మర్చిపోవద్దన్నారు. తన బాబాయి పార్టీ మారింది ఒకే సారే అని, రాఘవేంద్రరెడ్డి 3, 4 సార్లు మారి వెన్నుపోటు పొడిచారని తెలిఆపరు. బడాయి మాటలు ఆపి, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రాఘవేంద్ర రెడ్డి 6 నెలల ముందు వైసిపి నుంచి టిడిపిలో చేరడంతో వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. వంద ఎకరాల భూములను మురళీ మోహన్ రెడ్డి కబ్జా చేశారన్న వ్యవహారంపై న్యాయస్థానంలో కానీ, రెవెన్యూ విచారణలో తమది తప్పిదమని తేలితే మురళీ రెడ్డి పేరు మీద ఉన్న రెండెకరాల భూమిని తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు భీమా రెడ్డి, మాజీ జడ్‌పిటిసి రాజశేఖర రెడ్డి, పెద్దకడబూరు మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రఘురాం, గజేంద్ర రెడ్డి, శివరాం రెడ్డి, బెట్టనగౌడ్, నాగరాజు, మహాంతేష్ స్వామి, దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, ప్రహ్లాద చార్, అమరేష్, బుజ్జి స్వామి, ఏకాంబర రెడ్డి, మాబుసాబ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్ రెడ్డి

## జగన్ పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే విరుపాక్షి**

**ప్రజాశక్తి - చిప్పగిరి**

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బి.విరుపాక్షి తెలిపారు. సోమవారం మండలంలోని రామదుర్గం గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకులు విక్రాంత్ రెడ్డి, కృష్ణ ఆధ్వర్యంలో దాదాపు 20 కుటుంబాలను ఎమ్మెల్యే విరుపాక్షి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రావడానికి ప్రజలకు సూపర్ సిక్స్ పేరుతో ఎన్నో హామీలను ఇచ్చి ఇప్పుడు ఖజానా ఖాళీగా ఉందని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఖజానా ఖాళీగా ఉందనేది అంత అనుభవమున్న చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షికి గ్రామంలో మేళతాళాలతో స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే విరుపాక్షిని ఆర్‌సిఎం సిస్టర్స్ వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఓబులేసు, సొసైటీ మాజీ ఛైర్మన్ మల్లికార్జున, మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, నాయకులు కృష్ణ, పెద్ద పెద్దయ్య, నాగప్ప, ఈరప్ప, నాగేంద్ర, లింగన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

## పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ విరాళం

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

పట్టణంలోని మైనారిటీ కాలనీలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కంప్యూటర్, ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు విద్యకు అవసరం ఉందన్న అంశాన్ని గుర్తించి, ఫౌండేషన్ తరఫున ఈ సహాయాన్ని అందించారని నిర్వాహకులు తెలిపారు. గతంలో పాఠశాలను సందర్శించిన వైసిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ విద్యార్థుల నుంచి కంప్యూటర్ అవసరంపై వచ్చిన అభ్యర్థనను గుర్తు చేసుకుని సతీమణి బుట్టా సాహితీతో కలిసి పాఠశాల ప్రిన్సిపల్‌కు పరికరాలను అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ బుట్టా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత, నాయకులు సయ్యద్ చాంద్, కరీమ్ పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన టిడిపి నాయకులు

**ప్రజాశక్తి- దేవనకొండ**

దేవనకొండలో నూతనంగా విధుల్లోకి చేరిన తహశీల్దార్ రామాంజనేయులు, ఎఒ ఉషారాణిని టిడిపి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈదుల దేవరబండ సుభాను, బడిగింజల రంగన్న, మాలిక్ బాష, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెంకట స్వామి గౌడ్, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, రాజా సాబ్, కరివేముల వీరేష్ అధికారులను కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఐటిడిపి రామాంజనేయులు, టిడిపి నాయకులు నాగేష్, చిన్న రాముడు, బడే సాబ్, రుద్ర, మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.


తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నాయకులు

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL (JUNIOR DIVISION) JUDGE ADONI**
**O.S.No.21/2020**

Between:
G.Ayyappa. ...Plaintiff
Vs
D.Ramu. ...Defendant

**To**
D.Ramu S/o Dasari Venkata Swamy,
Aged about 39 years, R/o H.No.1-152,
5th Ward, Chapulagadd, Railway Station Road,
Hospet, Bellary District.

**NOTICE TO DEFENDANT**

Take notice that the above plaintiff filed a suit for recovery amount on strength of apromissory against the defendant as per Hon'ble Court Direction by way of substitute summons notice to you by way of publication in Praja Shakti daily news paper. The case is posted on 24-06-2025 and your appear alongwith pleader and any objections at 10:30 A.M. before the Hon'ble II Addl. Junior Civil Judge (Junior Division) Court Adoni otherwise you are set exparte and case may be determined according to law in your absence.

**K.Venu Gopal,**
Advocate, Adoni
Cell No.7989059712

ఆలయ ప్రాంగణంలో ఉన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

## రాఘవేంద్రుని సన్నిధిలో కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామిని కేంద్ర వినియోగదారులు, వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద జోషి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆదివారం రాత్రి మంత్రాలయంలో బస చేసిన ఆయన సోమవారం ఉదయం స్వామి వారి దర్శనార్థమై శ్రీమఠం చేరుకున్నారు. వారికి శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి, సహాయ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, ధార్మిక అధికారి శ్రీపతాచార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామిని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. రాఘవేంద్రస్వామి పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు శేషవస్త్రం కప్పి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం మఠంలో అల్పాహారం స్వీకరించి కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలో గల కల్లూరులో వెలసిన మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మంత్రాలయం తహశీల్దార్ రవి, సిఐ రామాంజులు, ఎస్ఐలు శివాంజుల్, విజయకుమార్, కోసిగి ఎస్ఐ హనుమంతు రెడ్డి, విద్యుత్ సిఎండి సంతోష్ రావు ఉన్నారు.

**ప్రహ్లాద జ్యోషిని కలిసిన కలెక్టర్, ఎస్పీ**

రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద జ్యోషిని కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక పద్మనాభ తీర్థ అతిథి గృహంలో వేర్వేరుగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యాభివృద్ధికి కృషి : టిడిపి

కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-కోసిగి**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ సర్పంచి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పరిమళ దేవి అధ్యక్షతన, పాఠశాల కమిటీ ఛైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని కూటమి ప్రభుత్వం మంచి పుస్తకాలు, బట్టలు, షూస్, మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను బడికి సక్రమంగా పంపాలన్నారు. పీడీ ఖలీల్ అహ్మద్, టిడిపి నాయకులు వక్రాణి వెంకటేష్, హోళగుంద కోసిగయ్య, రాజేష్, గోపాల్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

## రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలి

**- ఎంపిడిఒకు సిపిఎం వినతి**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలోని ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఎఒ రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు సరిగ్గా లేవని తెలిపారు. చిలకలడోన గ్రామం ఎస్సీ, బీసీ కాలనీల్లో వర్షం కురిస్తే రోడ్లన్నీ జలమయమయం కావడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉంటుందని, అక్కడున్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ప్రాణేష్, గ్రామస్తులు బి.ఈరమ్మ, చిట్టెమ్మ, బి.నర్సమ్మ, వన్నూరమ్మ పాల్గొన్నారు.

# 'తల్లికి వందనం'తో ఆర్థిక భరోసా

**- టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్‌రెడ్డి**

**ప్రజాశక్తి - ఆదోని**

ఆదోనిలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పేదరికంతో చదువు ముందుకు సాగించలేని వారికి తల్లికి వందనంతో ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందని టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు సౌదీ రావుఫ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని మసూదియా అరబిక్ హై స్కూల్‌లో చిన్నారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నాయకులు చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. కుటుంబంలో బడికి వెళ్లే పిల్లలందరికీ 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే వారికి ఏడాదికి రూ.13 వేలు దేశంలో ఎక్కడా ఇవ్వడం లేదని తెలిపారు. నాయకులు షేక్షావలీ, శ్రీనివాసులు, నాగరాజు ఉన్నారు. **దేవనకొండ** పంచాయతీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టిడిపి మండల నాయకులు ఈదుల దేవరబండ సుభాన్, బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, మాలిక్ బాష, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు. **నందవరంలో** టిడిపి నాయకులు మాధవరావు దేశాయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వడ్డేగేరి నరసింహులు, తెలుగు ఈరన్న, చాకలి మల్లికార్జున, రియాజ్, నజీర్, చాంద్ బాష, చాకలి పంపయ్య పాల్గొన్నారు.

దేవనకొండలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## సింధూర్ డిపాజిట్ పథకం ప్రారంభం

**ప్రారంభించిన కెడిసిసిబి ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి**

**ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్**


సింధూర్ పథకాన్ని ప్రారంభిస్తున్న కెడిసిసిబి ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి

కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధానకార్యాలయం సమావేశంలో ఛైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన '333 రోజులకు' సింధూర్ డిపాజిట్ అనే నూతన డిపాజిట్ పథకాన్ని సోమవారం ప్రారంభించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధానకార్యాలయ సమావేశ మందిరంలోబ్యాంకు మేనేజర్ల సమావేశం నిర్వహించారు. బ్రాంచి మేనేజర్లతో ఛైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి బ్యాంకును లాభాల బాటలో పయనించే విధముగా మీ వంతు కృషి చేయాలన్నారు. ఈ డిపాజిట్ స్కీమును కర్నూలు , నంద్యాల ఉమ్మడి జిల్లా ప్రజలందరు వినియోగించుకోవాలని, అన్ని ఇతర బ్యాంకుల కన్న అత్యధిక వడ్డీ కల్పిస్తుందని తెలిపారు. 2025-26 సంవత్సరానికి వ్యాపారాన్ని రూ. 4000.00 కోట్ల నుండి రూ.4500.00 కోట్లకు తీసుకెళ్ళి, మరింత లాభాలను గడించి, సహకార సంఘాలకు కనీసం 2-3శాతం డివిడెండ్ ఇచ్చే విధంగా కష్టపడి పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించినారు. రికవరీలో వెనుకబడి ఉన్నామని, 2024-25 సంవత్సరానికి పేరుకుపోయిన రూ. 265.00 కోట్ల బకాయిలను ఎట్టి పరిస్థితుల్లో పూర్తిగా తగ్గించాలని బ్రాంచి మేనేజర్లను కోరారు. ఈ సంవత్సరం ఎడ్యుకేషన్ లోన్, వాహనాల లోన్, హౌసింగ్ లోన్ అందిస్తున్నామన్నారు. అత్యధిక ఎన్‌పిఎ గల బ్రాంచి మేనేజర్లతో మాట్లాడుతూ రైతులను సంప్రదించి వారి నుండి రికవరీ చేసి నూతన రుణాలు రైతులకు కల్పించి ఈ సంవత్సరం ఎన్‌పిఎ ను తగ్గించి బ్రాంచీలను , సహకార సంఘాలను లాభాల బాటలో పయనించు విధముగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసిసిబి బ్యాంకునకు మొబైల్ బ్యాంకింగ్ , ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు అందించుటకు రిజర్వు బ్యాంకు వారు అనుమతి మంజూరు చేయునట్లు కషి చేయవలసినదిగా సూచించినారు. సహకార సంఘాలు అన్నీ కంప్యూటరీకరణను పూర్తి చేసుకున్నాయని, సహకార సంఘాలు మరింత పారదర్శకముగా పనిచేసి 2025-26 పూర్తయ్యే సరికి రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేసే విధంగా చూడాలని బ్యాంకు బ్రాంచి హెడ్స్‌ను , సూపర్వైజర్లను సంబంధిత లైజన్ అధికారులను కోరారు. కార్యక్రమములో బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి పి.రామాంజనేయులు , నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి , డిప్యూటి జనరల్ మేనేజర్లు, కె.ఉమామహేశ్వర రెడ్డి , బి. సునీల్ కుమారు , బి. నాగి రెడ్డి , ప్యాక్స్ డెవలప్మెంట్ సెల్ మేనేజరు నహిదా సుల్తానా , సీనియర్ అధికారులు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అందరు బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ కెరటం వై జమ్మన్న అస్తమయం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలు అందించిన,ఎంతోమంది విద్యార్థులకు ప్రత్యేక పాఠశాల నిర్వహించిన వై జమ్మన్న (85) సోమవారం సాయంత్రం హైదరాబాదులోని తన స్వగృహంలో కన్నుమూశారు. వయోజనులకు రాత్రి పాఠశాలలు నిర్వహించిన ఉపాధ్యాయ ఉద్యమ కెరటం, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తిరస్కరించిన మహోన్నత వ్యక్తి. ఉద్యోగ విరమణ పొందిన వై జమ్మన్న కర్నూలు జిల్లా కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన అదే గ్రామానికి చెందిన విప్లవ నాయకుడు నీలం రామచంద్రయ్య పూర్తితో మార్గదర్శకంలో కమ్యూనిస్టు భావజాలంతో విద్య నభ్యసించారు. స్కూల్ అసిస్టెంట్ సోషల్ సబ్జెక్టుతో ఉన్నత పాఠశాలలో చేరి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారు. వెనుకబడిన కోసిగి మండలంలో కోసిగి దొరల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేశారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలో అధిక కాలం పనిచేసే ఎంతోమందిని ఇంజనీర్లు, డాక్టర్లు వివిధ రంగాలలో ఉన్నత ఉద్యోగాలు పొందేలా చదివించారు. అనేక మంది పేద విద్యార్థులకు తన నెలసరి జీతంలోని కొంత డబ్బులు కేటాయించి ఫీజులు చెల్లించేవారు. నిరీక్షణ వయోజనులకు రాత్రి వేళలో పాఠశాలలు నిర్వహించారు. వారిని విద్యాబుద్ధులు నేర్పి చైతన్యం తీసుకువచ్చారు. 1982లో వై జమ్మన్న కమ్యూనిస్టు పార్టీలో తిరుగుతున్నాడని ఉపాధ్యాయ పోస్టు నుంచి నాటి ముఖ్యమంత్రి సస్పెండ్ చేశారు. వై జమ్మన్న ఆ సస్పెన్షన్ పై కోర్టులో కేసు వేసి పోరాటం చేశారు. చివరకు ఏ ఉపాధ్యాయులైన ఏ రాజకీయ పార్టీలు నైనా తిరుగుతూ ఉండవచ్చని కోర్టు తీర్పు చెప్పడంతో మళ్లీ ఉపాధ్యాయ ఉద్యోగం లభించింది. అది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ లో కర్నూలు జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వివిధ హోదాలలో పనిచేశారు. కర్నూలు నగరంలో ఎపిటిఎఫ్ భవన ఏర్పాటుకు 50 శాతం సొంత నిధులను కేటాయించారు. 1998లో ఉద్యోగ విరమణ పొందిన వై జమ్మన్న తన స్వగ్రామంలో నీలం రామచంద్రయ్య స్మారక ఉన్నత పాఠశాలకు పునాదులు వేశారు. ఆ పాఠశాలకు గౌరవ సలహాదారుగా 12 ఏళ్లపాటు విధులు నిర్వహించారు. పాఠశాల భవన నిర్మాణానికి రూ. రెండు లక్షల తన సొంత నిధులను కేటాయించి పూర్తి చేయించారు.

## . ఆర్‌టిఇ అడ్మిషన్లను కొనసాగించాలి

**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్**

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థులందరికీ యధావిధిగా అడ్మిషన్లు కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ని విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం ఉచిత అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు విద్యానందించడం లేదన్నారు. ఇదేమిటనే పాఠశాల యాజమాన్యాలను కోరితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఉచిత అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు విద్యను అందించేలా చూడాలని కోరారు.

## అన్నదాత సుఖీభవకు ఇకెవైసి తప్పనిసరి

**ఎఒ వెంకటరాముడు**

**ప్రజాశక్తి-పత్తికొండ**

అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు ఇకెవైసి తప్పనిసరిగా చేసు కోవాలని పత్తికొండ మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు అన్నారు. సోమవారం మండల వ్యవసాయ కార్యాలయంలో పత్రిక విలేకరులతో ఏవో వెంకటరాముడు మాట్లాడుతూ పత్తికొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతులందరూ ఈనెల 20 లోపు ఇకెవైసి చేయించుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకానికి అర్హులు అవుతారని అన్నారు. రైతులు పట్టాదారుని పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రానికి వెళ్లి వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## కేంద్రమంత్రిని కలిసిన జిల్లా ఎస్‌పి

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి విచ్చేశారు. ఈ సంధర్బంగా సోమవారం కేంద్రమంత్రిని కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాష, ఎమ్మిగనూరు డిఎస్‌పి ఉపేంద్రబాబు , మంత్రాలయం సిఐ రామాంజులు ఉన్నారు.

## ముగిసిన

## ఉపాధ్యాయుల బదిలీల

**ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్**

జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శామ్యూల్ పాల్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 5763 మంది ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే పదోన్నతులకు సంబంధించి 944 మంది ఉపాధ్యాయులకు కల్పించినట్లు ఆయన వెల్లడించారు.

# చంద్రబాబు ఏడాది పాలన చీకటి రోజులు

**- రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచకం**
**- హామీల పేరుతో 5కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు...!!!**
**: - కోడుమూరు వైఎస్ఆర్సిపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైసిపి పుస్తక ఆవిష్కరణ చేసింది. కోడుమూరు వైసిపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ కార్యాలయంలో 40 వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ విక్రమ్ సింహారెడ్డి, జడ్పిటిసి ప్రసన్నకుమార్, మండల ఉపాధ్యక్షులు నెహమియా, మండల కన్వీనర్ మోహన్‌బాబుతో కలిసి పుస్తకాన్ని ఆదిమూలపు సతీష్ ఆవిష్కరించారు. కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారని, జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసమని, వైసిపి ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించిందన్నారు. చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైందన్నారు. డాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోందన్నారు. వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతామని ఆదిమూలపు సతీష్ అన్నారు.చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని కోడుమూరు నియోజవర్గ వైసిపి ఇంచార్జి ఆదిమూలపు సతీష్ మండిపడ్డారు.. చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సష్టించారన్నారు. నాలుగు సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటున్నానని పదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేశాను అన్న చంద్రబాబు నాయుడు, మా ప్రభుత్వం మా అధినేత జగన్మోహన్ రెడ్డి , ప్రవేశపెట్టిన పథకాలం పేర్లు మార్చుకొని పెట్టుకునేది కాక అమలు చేసేదానిలో సగం మంది మాత్రమే అందుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వైసిపి నాయకులు కార్యకర్తలకు మేలు చేసే పాముకు పాలు పోసి పెంచడం మంచిది కాదు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనడం చాలా బాధాకరం, మా ప్రభుత్వం వైఎస్ఆర్సిపి పార్టీ అధికారులు ఉన్నప్పుడు పార్టీ చూడం కులం చూడం మతం చూడము అని మా మా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించారని ఆయన గుర్తు చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా వైసిపి ఉంటుందని ఆయన అన్నారు.కోడుమూరు నియోజకవర్గం ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటాము. ఈ కార్యక్రమంలో 40 వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ విక్రమ్ సింహారెడ్డి, జడ్పిటిసి ప్రసన్నకుమార్, మండల ఉపాధ్యక్షులు నెహమియా, అధికార ప్రతినిధి పోలకల్ ప్రభాకర్ రెడ్డి, కోడుమూరు ప్రచార విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, కోడుమూరు ఎస్‌సి సెల్ అధ్యక్షులు బుజ్జన్న, రేమట సంపత్ కుమార్, మండల కన్వీనర్ మోహన్ బాబు, ఎంపిటిసి గోపాల్, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎంసి లైబ్రరికి కంప్యూటర్స్ , స్పీడ్ ఇంటర్నెట్ మెడికల్ జర్నల్స్ వితరణ

**ప్రజాశక్తి-కర్నూల్ హాస్పిటల్**

కర్నూలు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం అమెరికా లో నివసించు డాక్టర్ ఆది శేషా రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ రేణుకా రెడ్డి నీలం కర్నూలు మెడికల్ కాలేజీలో అండర్ గ్రాడ్యుయేట్స్ పిజి ఫ్యాకల్టీ మెంబెర్స్ కోసం అత్యాధునిక కంప్యూటర్లు, స్పీడ్ ఇంటర్నెట్, ఆధునిక జర్నల్స్ కర్నూలు మెడికల్ కాలేజీ లైబ్రరిలో అమర్చినారు. కర్నూలు మెడికల్ కాలేజీ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ కర్నూలు మెడికల్ కాలేజీ అల్యుమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ చిట్టి నరసమ్మ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వెంకటేశ్వర్లు చేతులుమీదిగా ఆవిష్కరించి కర్నూలు మెడికల్ కాలేజీ లైబ్రరీకి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ సింధియా, కర్నూలు మెడికల్ కాలేజీ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రామలింగా రెడ్డి, కర్నూలు మెడికల్ కాలేజీ అల్యూమిని అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమారస్వామి రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, ఫండ్ రైజింగ్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ గోవింద రెడ్డి, ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ అలీ సాహెబ్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి , ఫ్యాకల్టీ డాక్టర్ శబరినాథ రెడ్డి, ఫ్రేమ్ విద్యార్థులు హాజరయ్యారు.

# అత్యాధునిక విద్యా వేదికగా విజన్ జూనియర్ కాలేజ్

**డైరెక్టర్ డాక్టర్ జలీల్ సాహెబ్**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**






విద్యార్థులకు ఇంటర్ విద్యతో పాటు ఐఐటి, జెఇఇ , నీట్ వంటి పోటీ పరీక్షలకు సమగ్రమైన కోచింగ్ అందించేందుకు కర్నూలులోని మదర్ థెరిస్సా సర్కిల్ సమీపంలో ఉన్న విజన్ జూనియర్ కాలేజ్ ఆధునిక సౌకర్యాలతో విద్యనందిస్తుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జలీల్ సాహెబ్ ప్రజాశక్తితో తెలిపారు. డాక్టరేట్లు పొందిన 25 సంవత్సరాలు పైబడి అనుభవం కలిగిన ఆధ్యాపకులచే విద్యాభోదన మా ప్రత్యేకం అన్నారు. ఎసి , నాన్-ఎ.సి హాస్టల్ గదులు, బాలురు, బాలికల కోసం వేర్వేరు తరగతులు ముఖ్య సదుపాయా లుంటాయన్నారు. సెంట్రల్ లొకేషన్ , ట్రాన్స్‌పోర్ట్ సౌలభ్యం , మొత్తం క్యాంపస్‌లో సిసిటివి నిఘా ,రెగ్యులర్ మానిటరింగ్‌తో అకడమిక్ ప్లానింగ్ ,అర్హత గల అధ్యాపక సిబ్బంది, నియమిత డౌట్ క్లారిఫికేషన్ క్లాసులు, వీకెండ్ టెస్టులు, డైలీ ప్రాక్టీస్ ప్రాబ్లమ్స్, ప్రత్యేక స్టడీ మెటీరియల్ వంటి సదుపాయాలతో నిర్వహింఎ బడుతుందన్నారు. ఇతర వివరాలకు చిరంజీవి పార్క్ సమీపం, మునిసిపల్ ఆఫీస్‌రోడ్‌లో గల మా కళాశాల వద్ద సంప్రదించాన్నారు.

## ఉల్చాల నుండి తొలిసాపురం వరకు రోడ్డు వేయాలి : డివైఎఫ్ఐ

**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్**

కర్నూలు మండలంలోని ఉంచాల నుండి తొలిసాపురం గ్రామానికి రోడ్డు వేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ నాయకులు ప్రకాష్, హరి కిషన్ రెడ్డి రఘువరన్ తో ఇంచార్జ్ డిఆర్ఒ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. రాఘవేంద్ర మాట్లాడుతూ కర్నూలు మండలం తొలిసాపురం గ్రామానికి మజార గ్రామమైన బసాపురం గ్రామ ప్రజలు ఏచిన్న అవసరం వచ్చినా సచివాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ సేవలు పొందాలంటే సచివాలయం చాలా ముఖ్యమైన కేంద్రం అని అలాంటి కేంద్రానికి ఏడు కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు

## జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్యనందించాలి

**ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్**

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టల పిల్లలకు ప్రవేట్, కార్పోరేట్, పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర గౌరవాధ్యక్షులు శివ కుమార్, నగర అధ్యక్షులు శివ శంకర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నువారు కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు. గతేడాది కలెక్టర్ ఆదేశాలతో 50 శాతం ఉచితంగా అందించారని తెలిపారు. ఈఏడాది పూర్తిగా ఉచింతంగా విద్యనందించేలా చర్యలు తీసుకోవాని కలెక్టర్‌ను కోరారు.